# "ప్రణయ మహిమ"

శ్రీ ఎమ్. ఎన్. రావ్

నా చిన్నతనంనుండి వేదాంత పుస్తకాలు, తర్కశాస్త్ర పుస్తకాలు చదవటం అలవాటు. మా అమ్మ అన్నానికిగాని, ఫలహారానికిగాని ఎంత పిల్చినా వేళకుసరిగా పొయ్యేవాణ్ణికాను పుస్తకాలు వదలి. అందరు అన్నం తినిపోయినాక నేను స్వంతంగా నే వంటయింట్లోకి పోయి నాల్గుముద్దలు గబగబ నోట్లో వేసుకునేవాణ్ణి. "పొద్దస్తమానం ఇదేమి చదువురా, నీ తల పిచ్చెత్తిపోతుందిలే" అనేది మా అమ్మ. నేనెల్లప్పుడు పుస్తకాలు చదవటంచేతను, వ్రాయటంచేతను, మరీ దీర్ఘంగ ఆలోచన చేయటంచేతను స్నేహితులు, బంధువులు తరచుగా నన్ను 'దీర్ఘాలోచన రావు' అని పిల్చేవాళ్లు. ఆసంవత్సరము ఇంటర్మీడియెట్ ప్యాస్ అయినాను. అంతటితో నాచదువు చాలించి ఈమధ్య చెలరేగే వితంతు వివాహసంఘాలను అణగద్రొక్కాలనుకొన్నాను. అయితే నా తల్లితండ్రుల బలవంతాన బి. ఏ. (ఆనర్సు)కు పచ్చప్ప కాలేజికి వచ్చాను మద్రాసుకు. మావాళ్లు స్టూడెంట్స్ యూనివర్సిటీ క్లబ్లో చేరని దండిగా డబ్బు ఇచ్చిపంపిస్తే, నేను గోవిందప్పనాయక్ వీధిలో ఒక చిన్నరూమును 5 రూపాయలకు అద్దెకు తీసుకొన్నాను చూచి చూచి అంత డబ్బు కర్చుపెట్టలేక.

నాకిప్పుడు వయస్సు 22 ఏండ్లు. నేను కాలేజిలో ఎక్కువగా ఎవరితోనూ మాట్లాడేవాణ్ణి కాను. నాపని ఎంతో అంతే. సాయంత్రంపూట షికారు పొయ్యేవాణ్ని కాను. కాఫీ అలవాటు అసలే లేదు. ఆంధ్ర మహాసభ లైబ్రరీలో దండిగా పుస్తకా లుంటాయని మెంబరుగా చేరాను. ఆలైబ్రరీ మెంబర్లందరు వేదాంతంమీద ఒక లెక్చర్ ఇమ్మని అడిగారు. 'సరే' అని ఒప్పుకున్నాను. మరునాడు వి. పి. హాల్లో నా వేదాంత లెక్చర్ ముగించి రూముకు పోతూండగా, "చాలా బాగ మాట్లాడినారండి" అన్నాడు ఒక 50 ఏండ్ల పెద్దమనిషి నాతో. నాకుతోచిన వేవో రెండు ముక్కలు చెప్పానన్నాను. అప్పుడాయన నాదగ్గరకు వచ్చి, నాయనా! ఇంత చిన్నవయస్సులో అంత గంభీరంగా వంటున్నరసేపు ఆ ప్రైసబ్జెక్టు మీద ఎవ్వరూ మాట్లాడగా నేనెక్కడ చూడలేదన్నాడు. దానికేమిలేండి అన్నాను. ఆయన నాభుజాన చేయివేసి "నాకొక కుమార్తెవుంది. స్కూల్ ఫైనల్ చదువుతూంది. ఇంగ్లీషులో చాలా కాస్త weak. మీరు శ్రద్ధతీసుకొని ప్రైవేట్ ట్యూషన్ చెప్పాలండి" అని చాలా అడిగాడు. కొంచంసేపు ఆలోచించి రేపటినుండి వస్తానని చెప్పాను ఆపెద్దమనిషితో. ఏవో 10 రూపాయలు వస్తాయనిఆశతో. ఆయన అడ్రస్ తీసుకొని రూముచేరుకొన్నాను. మరునాటి సాయంత్రం కాలేజి విడవగా నరసింహ్మయ్య పంతులుగారింటికొచ్చాను. (ఆయన పేరు అదేలేండి) పంతులుగారుముందు వసారాలో కుర్చీమీద కూర్చొని న్యూస్ పేపర్ను చదువుతూన్నారు. నన్ను చూడగానే 'నమస్తే' అని పైకిలేచి మేడమీదికి పిల్చుకెళ్ళాడు. ఆగదిలో ఒక గోడకు కాంగ్రెస్ నాయకుల ఫోటోలు; మరొక గోడకు దేవుని ఫోటోలు; ఇంకొక గోడకు 16, 17 ఏండ్ల వయస్సుగల ఆడపిల్లయొక్క రకరక ఫోజుల్లో తీసిన ఫోటోలు ఇంకొక గోడకు ఎంబ్రాయిడరి పటాలు వున్నాయి. హాలుమధ్య గుండ్రని పెద్ద గ్లాస్ టేబిల్-దానిచుట్టు 4 రోజ్ వుడ్ కుర్చీలున్నాయి. ఒకమూల బుక్స్టాండ్లో పుస్తకాలు. దానికి కొంచం ప్రక్కన పెద్ద డ్రెస్సింగ్ టేబిల్. మరిఅక్కడక్కడి గోడలమీద పెద్ద అద్దాలున్నాయి. ఇంకొక మూల తెల్లని దోమతెరతో చక్కగా అలంకరింపబడిన చాందినీ మంచమున్నది. ఇంకా చాలా అందమైన వస్తువులున్నాయి. ఆగదిని వర్ణించాలంటే కవికూడా సాధ్యంకాదు. ఇదంతా చూచేటప్పటికి ఇంద్రభవనమా ఏమి అనుకొన్నాను నాలోనేను. పంతులుగారు నేను కొంచంసేపు లోకాభిరామాయణం మాట్లాడాము. 'కమలా' అని పిల్చాడు ఆపంతులుగారు. ఒక అమ్మాయి వయ్యార గమనంతోవచ్చి 'ఏమినాన్నా' అంది. 'మీ మేస్టరుగారు వచ్చారు, కాఫీ తీసుకరామ్మ! అన్నాడాయన. 5 నిమిషాల్లో ఆ అమ్మాయి వెండికప్పులో కాఫీ తెచ్చి నాముందరున్న గ్లాస్ టేబిల్మీద పెట్టి' తీసుకోండి మేస్టర్గారు అంది. నాకు కాఫీతాగే అలవాటు లేకున్నగాని మర్యాదకు ఎలాగో నాలుగు గుటకలు మ్రింగాను. ఈమెనండి నాకూతురు. దినముబాగుంది; పాఠం ప్రారంభించండి అని చెప్పి పంతులుగారు క్రిందికి దిగిపోయినాడు. నేను చాలావరకు ఆలోచించి కడకు సాహసం చేసుకొని ఇలా ప్రశ్నించాను.

"కమలమ్మ! ఏది నీ యింగ్లీషు బుక్కు ఈలతీసుకారా." ఆ అమ్మాయి బుక్కు నా చేతికిచ్చింది. ఆబుక్కును తెరచి కొంచంసేపు చూసి—

"మంచి సెలెక్షన్స్ ఏమిలేవు కదమ్మ. ఎన్ని పాఠాలయినాయి మీకిప్పుడు" అన్నాను.

"ఒక్క ప్యారమే అయిందండి సార్."

"అదే పాఠం"

"Romeo and Juliet."

ఆరోజు తొలిపలుకుతో (introduction) పాఠం ముగించి రూముకొచ్చాను.

మరునాటి సాయంత్రం 5 గంటలకు ట్యూషనుకు వెళ్ళాను. కాఫీ ఇచ్చింది వద్దన్నకూడ ఆ అమ్మాయి. ఇంగ్లీషు పుస్తకాన్ని టేబిల్ మీద పెట్టింది. నేనా బుక్కును తీసుకొని పాఠాన్ని అంతంచేశాను. అమ్మాయి కొంచముసేపు ఆలోచించి, ఈ పాఠంలో సరిగా అర్థంకాలేదండి అని ఆ పుస్తకాన్ని మరల నాకిచ్చింది.

"This bud of love, by sumner's
ripening breath,
May prove a beauteous flower
when next we meet."

ఆ పంక్తుల కర్థంనాకు తెలీక పోవడం వల్లకాదు విశదంగ చెప్పకపోవడం. ప్రేమ ఆపంక్తుల్లో వర్ణించడం చేతను, మేమిద్దరం ఏకాంతంగ వుండటంచేతను కొంచం సిగ్గుపడినాను. అయితే అమ్మాయికి సరిగ్గా అర్థం కాకపోవటంవల్ల, నావుద్యోగ ధర్మానికి లోబడి పగలగొట్టినట్లు ఈవిధంగవున్న అర్థం చెప్పాను.

"ప్రేమ మొదట మొగ్గవలె సంకుచితంగాయుండి తరువాత ఒకరి కొకరు కలిసికునే కలియకల వల్ల యేర్పడ్డ వెచ్చటి గాలులచే (హాయిని గూర్చే గాలులచే) అంత కంతకు వృద్ధియై ఒకరిపై కొకరికున్న — ఆ ప్రేమ ప్రణయంగా మారుతుంది.

"స్కూల్లో మేస్టరుకూడా యింత బాగా అర్థం చెప్పలేదండి" అంది ముసిముసి నవ్వులతో.

"టైం అయిందమ్మ నే వెళ్తాను" అన్నాను.

"గుడ్ నైట్ సార్"

"గుడ్ నైట్ కమలం".

మామూలుగానే టైంప్రకారం ట్యూషన్ చెప్పడానికి వచ్చాను పంతులుగారింటికి. ఆరోజు అమ్మాయి సొంతంగ కాఫీఅర్చి నాచేతికిచ్చింది నవ్వుతూ. అప్పటి నుంచి కాఫీ తాగటం అలవాటయింది నాకు. ప్రతిదినం నేను ఆ అమ్మాయి విశేషంగ మాట్లాడే వాండ్లంకాము.

ఉన్నట్లుండి గోడకు తగిలించిన తన ్రకరక ఫోజుల ఫోటోలు తెచ్చి, మాస్కూల్లో "సంసారనౌక" డ్రామ ఆడినప్పుడు నేను రాణిగా యాక్టుచేసినాను ఆఫోటలండి యివి అన్నది చాలా వుల్లాసంగా. వాటిని చూచి చాలా బాగుందమ్మ అన్నాను. మీనాన్నగారు ఈమధ్య కనపడ్డంలేదు—ఎందుచేత అని అడుగగా, మా భూముల ఫలసాయం వసూలు చేయటానికి మాపల్లెకు వెళ్లాడండి, అంది.

"సరే. యీదినం స్కూల్లో ఏ పాఠమయింది" అడిగాను.

"Shorab and Rustum పద్యం." అంది. నేను 20 పంక్తులు చెప్పి ఈరోజుకు చాలనన్నాను. ఆమె నావైపు ఓరకంటి చూస్తూ తలను వంచి చేతులు నులుపుకుంటూ (మిమ్మల్ని ఎంతసేపు చూచిన ఇంకా చూస్తామని పిస్తుదండి ఎందుకో' నెమ్మదిగ అంది. అమాటలకు నేను కంగారు పడ్డాను. కుర్చీనుంచి లేచాను వెళ్లిపోవుటకు బెదరిచూపులతో. అవి అమాంతంగ ఆ అమ్మాయి నాభుజాలు పట్టుకొని బలవంతంగ కుర్జీమీద కూర్చోబెట్టింది చాలా సాహసంగా తాను నాకుర్జీ ప్రక్కన దగ్గరగా కూర్చోంది. అమ్మాయి ఉద్దేశ్యము గ్రహించాను. ఆమెను ఎట్లయిన ఆదురుద్దేశమునుండి మరల్చుటకు నిశ్చయించుకొని అచ్చటనే కూర్చున్నాను చాలా సాఫీగా. అంతేకాని నాలో వేరే దురుద్దేశ్యం లేకుండ. ఆమె నాచేతులు పట్టుకొని తనకుడి చంపను నామోకాటుమీదకు వంచి కొంచము తలను పైకెత్తి ప్రేమచూపులతో నాముఖాన్ని చూస్తు 'నన్ను కృతార్థురాలను చెయ్యండి' అని దీనంగ అన్నది. ఆమె చేతులు పట్టుకోవడం తనచంప నామోకాలు మీద పెట్టటం, ఇనుపగొలుసులతో నన్ను కట్టివేసినట్లుండెను.

"కమల నీవు చాలా పొరపడుచున్నావు. అది చాలా తప్పు" అనేశాను చికాకుగా.

"ఏమి తప్పండి. నేనేమి ప్రపంచానికి విరుద్ధంగా చేయటం లేదుకదా!" అని దీనంగ పల్కింది.

"విరుద్ధం కాకపోవడ మేమిటి. ముమ్మాటికి చాలా తప్పుసుమా!" అన్నాను.

"ఎట్లండి" అని చాలా లోతుగా ప్రశ్నించింది.

"సరే చెప్తాను విను. నీవు పైకిలేచి సరిగా కూర్చో; నన్ను ప్రేమించుటలో నీవుద్దేశ్యంమేమిటి"

"ఇప్పుడు ప్రపంచంలో ప్రేమించుకునేవాండ్లందరు ఏమిచేస్తున్నారు. అదికూడా నానోటితోనే వినాలో. మీకు తెలియని సంగతి ఏముంది" అన్నది చాలా విచారంగా.

ఆమెకు ప్రేమోద్రేకము నిమిష నిమిషానికి ఎక్కువైపోతూంది. పలువిధాలు గానన్ను బ్రతిమాలింది. నేను వెళ్ళిపోదామని గుమ్మందగ్గరకు వచ్చాను. ఆమె నాదారి కడ్డుగావచ్చి నారెండు చేతులు గట్టిగా పట్టుకొని మీరు నన్ను ప్రేమించిన ప్రేమించక పోయినా సరే. నేను సుఖపడితే మీతోనే సుఖపడాలి. లేకపోతే మీచేతులార పొడిచి చంపండి. మీచేతులతో చచ్చుటకు కూడా నాకు ఆనందమే, అప్పుడు నాదేహమంతయు కంపించింది. చాలా భయపడి ఏమీతోచక నిర్జీవుండై నిల్చిపోయినాను. నామూర్ఖత్వానికి చాలా నిందించుకున్నాను. క్షణక్షణమునకు నామనస్సు బలహీనమయిపోతూంది. ప్రియాంకురములు మొలకెత్తినది.

ఇక మన్మథ బాణాగ్నికి తాళజాలక పోయినాను. గుభాలున ఆబాకును పారవేసి 'కమాలా' అని ఆమెను కౌగిలించుకొన్నాను. 5 నిమిషాలు ఎవరినోట మాట రాలేదు. అమ్మాయి చాలా సొమ్మసిలి పోయిందని గ్రహించి దగ్గరగావున్న మంచంమీద పరుండబెట్టి నాచేతిగుడ్డతో ముఖమందున చెమటను తుడుస్తూ మరొక చేత్తో దగ్గరనున్న విసనకర్రతో 10 నిమిషాలు విసరాను. కొంచం సేపయినంత కండ్లు తెరచింది. సంతోషముతో 'మీరే' అని తన రెండుచేతులు నావీపు మీదవేసి బిగ్గరగా కౌగిలించుకోంది. నాకప్పుడు అమితానందం కలిగింది. నే నెక్కడున్నానో, ఏంచేస్తున్నానో నాకే తెలియక పోయింది.

"అబ్బ యింత సేపటికిదయవచ్చిందా!" అందామె అరకంటి చూపుతో.

"లేదు, కమలా! లేదు, నే నొక పాపిని. నిన్నర్థంచేసుకోలేక నీ పవిత్రమైన ప్రేమను మారణహోమం చేయుటకు సిద్ధమైన కఠినుణ్ని. నన్ను క్షమించవూ!

"నేను ధన్యురాలయినట్లే నే! ఇంక ఏమైన అనుమానముందా!"

"లేదు, కమాలా! ముమ్మాటికి లేదు. నన్నింక ఏడ్పించకూ.

అప్పటికి రాత్రి 12 గంటలయి పోయింది. గంటలు నిమిషాలుగా పరిగెత్తిపోయివాయి వాటి దుంపతెగ. మే మానంద సముద్రంలో మునిగిపోయాం. ఆకలి మర్చిపోయాం. ఆ బుక్ స్టాండ్ లో "Nuidism in America పుస్తకముంది ఈలా అందుకో కమలా అన్నాను. ఆమె పక పక నవ్వి మీరు వేదాంతులు గదండి ఆ పుస్తకంతో మీకేంపని, నేనివ్వనన్నది పరిహాసంగా నావేదాంతం తగలపడింది. ప్రణయ దేవతలాగా నీవచ్చావు అన్నాను. కొంచం సేపైన తరువాత ఆమె నాతో తమాషాగా "మీకు పెండ్లి అయిందాండి" అంది. "అయిందన్నాను" నేనుకూడా తమాషాగానే, ఆమె భావం కనుక్కోవాలని.

"మరి మీ వైఫ్ పేరో" అంది.

"కమలం" నవ్వుతూ అన్నాను తొందరగా. ఆమాట నోటినుండి అంటినో లేదో పట్టరానినవ్వ వచ్చిందామ్మాయికి.

"నేను మిమ్మల్ని కష్టపెట్టినందులకు నన్ను మన్నించరూ...మాట్లాడరేమి... ఏమంటారు" అంది చాలా దీనంగా,

అప్పుడు నాచేత్తో చెదరిన ముంగురులను సవరుతూ! కమలా! నీ వెందుకు నాకొరకు సాహసించావు అన్నాను. "అకళంకమైన ప్రేమ అడ్డులేనిదే నడవదని మొన్న పాఠంలో చెప్పెరుగా మీరే" అంది. "అయ్యవారి జంధ్యాలు అయ్యవారికే మొప్పయినట్లు నాపాఠం నాకే చెప్పేశావూ అంటు" ఆమె పెదవులమీదను చెక్కిళ్లమీదను ముద్దు వర్షం కురిపించేశాను.

లేచి చూస్తానూ గదా నామంచాన్ని గట్టిగా పట్టుకున్నాను. కిటికీలోంచి బాలభానుడు తనలేత కిరణాలను నామీద ప్రసరించాడు, త్వరగా లేవండోయ్ అని మనస్కూలు యేట్ అయ్యర్ ప్రత్యక్షమయ్యాడు. కల విషయం అతనుతో చెప్పితే, అసూయ పడతాడా లేక నవ్వుతాడా...?